# వరంగల్‌లో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి**


మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి మేకల రవి

**కరీమాబాద్ జూలై 14 (ప్రభన్యూస్)** వరంగల్లో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖిలా వరంగల్ మండల విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ ఎండి అక్బర్ పాషా అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి పాల్గొని మాట్లాడుతూ యువతకు ఉపాధికి భారీ పరిశ్రమలు లాంటి హామీలు అమలు చేయాలన్నారు. దానికి అనుగుణంగా వరంగల్ జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలని అన్నారు నేడు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి ముకుతాడు వేసేలా గట్టి ప్రతిపక్షం ఏర్పడిందని, ఇక గతంలో మాదిరిగా మోడీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు కాలం చెల్లిందన్నారు. దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న బీజేపీ,ఎన్డీఏ ఆగడాలను అరికట్టేందుకు వామపక్ష లౌకిక శక్తులను కాంగ్రెస్ కలుపుకుపోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, కూడు, గూడు, గుడ్డ అందేలా కృషి చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు కావస్తున్నదని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాపాలన ధరఖాస్తులకు పరిష్కారం చూపాలని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెంచిన పింఛన్లు, పెండింగులో ఉన్న రేషన్ కార్డులను అందించాలన్నారు. రైతు భరోసా పై ముఖ్యమంత్రి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని, కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలని సూచించారు. అలాగే రైతు రుణమాఫీ, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇవ్వాలని అన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలపై గత ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు,ఇండ్ల స్థలాలు అందించాలని అన్నరు సమావేశంలో వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ సంగీ ఏలేందర్, మండల నాయకులు వనం సౌందర్య , సుంకరి భవాని, నల్ల తీగల కుమార్, యాకూబ్, ఉప్పుల రవి, రాజేందర్, జట్టి విజయలక్ష్మి, చిట్యాల సువర్ణ చిరంజీవి, జన్ను రాజు, దివ్య, కుమార్, ప్రభాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బీసీ ఏ జాబితాలోకి మార్చాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ కులస్తులు

**ధర్మసాగర్, జులై 14 (ప్రభన్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లతో ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని బిసి-డి నుండి బిసి ఏ లోనికి మార్చాలని జిల్లా జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచినట్లుగా అభయ హస్తం లో ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 15 నుండి 20 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను అవిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. చెరువులు కుంటల పై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాల న్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు. జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల. సత్యనారాయణ,మాజీ సర్పంచ్ మహేందర్ ,రమేష్,పిట్టల శ్రీనివాస్,యాట శ్రీకాంత్, పెసరు రజన్ బాబు,పెసరు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కరీమాబాద్, జులై 14 (ప్రభన్యూస్) :** నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం 1978 -79 బ్యాచ్ కు సంబంధించిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని ఆత్మీయ సమ్మేళనం జరుపుకొని అందులో 40 మంది సామూహిక షష్టిపూర్తి ఉత్సవాలను నిర్వహించుకున్నారు. వేద పండితుల ఆశీర్వాదము తో కన్నుల పండుగగా అపూర్వ సమ్మేళనంలో షష్టిపూర్తి మహోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. కే శివకుమార్ జి రఘునాథ్, వీ.రాజబాబు, కే రాజకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళనంలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు.

**దామెర :** వారంతా 25 సంవత్సరాల క్రితం ఒకే తరగతి గదిలో చదువుకున్నారు. అనంతరం వివిధ రంగాలలో స్థిరపడ్డారు. 25 సంవత్సరాల తరువాత వారంతా తమకు విద్యా బుద్ధులు చెప్పి ప్రయోజకులను చేసిన గురువులను కలుసుకోవాలనే సంకల్పంతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999- 2000 సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా తమకు పాఠాలు బోధించిన గురువులు, తోటి మిత్రుల ను కలుసుకొని అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. గురువులు, గంట రాంరెడ్డి, ఈశ్వర్ రావు, నర్సిహా రెడ్డి, సారయ్య, జనార్దన్, గోపాల్ రెడ్డి, జలంధర్ రెడ్డి, కమలాకర్, పరిపూర్ణ చారి, పద్మజ గురువులతోపాటు మురళి, రాజు, ప్రవీణ్, శ్రీకాంత్, సత్యం, ఓదెలు, రాధికా, రేణుక, రవీనా, సుష్మ ,ప్రశాంతి, ఆగయ్య, సతీష్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**- పోలీసుల అదుపులో నిందితుడు**


మృతి చెందిన వ్యక్తి

**కేసముద్రం, జులై 14(ప్రభాన్యూస్) :** అనుమానస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి చెందగా.. మృతున్ని చంపింది నేనే అని పోలీసు స్టేషన్ లొంగిపోయిన సంఘటన ఆదివారం సాయంత్రం కేసముద్రం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కు చెందిన జిలుకర నాగరాజు (30) పులే విగ్రహం సమీపంలో ఓ కీరాయి ఇంట్లొ తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈక్రమంలో అదే కాలానికి చెందిన పులే విగ్రహం సమీపంలోనీ వల్లం దాసు నగేష్ తన పొలం పనికి వెళ్ళి ఇంటికీ రాగ ఇంట్లో దొంగ తనానికి వచ్చిన మృతుడు నాగరాజు చూసి పరీపోతున్నాడు. ఈక్రమంలో సదరు వ్యక్తినీ పట్టుకునేందుకు ప్రయత్నించగా ఎదురు దాడి చేయడంతో చేతిలో ఉన్న కర్రతో కొట్టడంతో నాగరాజు మృతి చెందినట్లు తెలియ వచ్చింది. ఈక్రమంలో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడు నాగరాజు ను పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించరు. కాగా నాగరాజు మృతికి కారణం మైన నగేష్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోవడంతో విచారణ చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**- టీఎస్ జేయూ జాతీయ ఉపాధ్యక్షుడు నారగోని పురుషోత్తం వెల్లడి**


నారగోని పురుషోత్తంకు,బోకే అందజేసిన అధ్యక్ష కార్యదర్శులు

**కరీమాబాద్ జులై 14 (ప్రభన్యూస్)** జర్నలిస్టుల సంక్షేమం కోసం టీ ఎస్ జె యు నిరంతరం కృషి చేస్తుందని జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం, రాష్ట్ర అధ్యక్షుడు మేరుగు చంద్రమోహన్ అన్నారు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) అఫిలియేటెడ్ టూనేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్-ఇండియా(ఎన్ యూజే-ఐ) వరంగల్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన జిల్లాఅధ్యక్షులు పోతరనేని రాజన్న జిల్లాప్రధాన కార్యదర్శి లింగాబత్తిని కృష్ణ కార్యవర్గం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ కు విచ్చేసిన (ఎన్ యూజే, ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం, టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, కోశాధికారి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేయడమే లక్ష్యంగా యూనియన్ పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో సహకోశాధికారి ఆవునూరి కుమారస్వామి, అవినాష్ ,ఉప్పుల రాంచందర్ శ్రీహరి, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

**చెన్నారావుపేట,జూలై14(ప్రభ న్యూస్):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఇటీవలే నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమాకమైన కోరే కుమారస్వామి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.రైతు ప్రభుత్వంలో మాధవ రెడ్డి ఆశీస్సులతో డైరెక్టర్ పదవి లభించడం ఆనందంగా ఉందని, మండలం నుండి డైరెక్టర్ గా ఎంపిక చేసిన మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మాధవరెడ్డి ఆదేశాలతో రైతుల శ్రేయస్సే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొంత శ్రీను,కుండె కుమారస్వామి,జోరు వీరయ్య,తోట రాముడు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే దొంతిని కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 29.07.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 101042516993 | చెక్క సుప్రియ | తండ్రి చెక్క బలరామ స్వామి | ఇం.నెం. 3 53, శ్యాంపేట మండలం, పెద్ద కొడెపాక వరంగల్ రూరల్, తెలంగాణ 506164 | 18/07/2023 | 74855.32 |
| జూబ్లీహిల్స్ | 103942510722 | చెక్క సుప్రియ | తండ్రి చెక్క బలరామ స్వామి | ఇం.నెం. 3 53, శ్యాంపేట మండలం, పెద్ద కొడెపాక వరంగల్ రూరల్, తెలంగాణ 506164 | 13/03/2024 | 535782.54 |
| జూబ్లీహిల్స్ | 103942510951 | చెక్క సుప్రియ | తండ్రి చెక్క బలరామ స్వామి | ఇం.నెం. 3 53, శ్యాంపేట మండలం, పెద్ద కొడెపాక వరంగల్ రూరల్, తెలంగాణ 506164 | 02/04/2024 | 643630.43 |

**వేలం తేది : 29.07.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్